www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం

సోమవారం

17 మార్చి 2025

## విలేఖరులు కావలెను




కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003



# తాగుబోతోడు జాతిపితా?

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- ప్రజల రక్తం తాగినోడు జాతిపిత ఎట్లయితడు?
- మహాత్ముడికి.. మందు లేనిదే లేవని కేసీఆర్‌కు పోలికా?
- తెలంగాణ జాతిపిత.. కొండా లక్ష్మణ్ బాపూజీ, జయశంకర్
- అధికారం ఉంటే తప్ప ప్రజల్లోకి రాలేవా..?
- పదేళ్లలో కేసీఆర్ రూ.8.29 లక్షల కోట్ల అప్పులు చేస్తే..
- 15 నెలల్లో రూ.1.53 లక్షల కోట్లు అసలు, మిత్తి కట్టాం

5లో

# రేవంత్ నీ భాషేంటి?

బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

కలంజ్యోతి, హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి 'ప్రతిపక్ష నేతల బట్టలు ఊడదీసే' ఫాంటసీ ఏంటో అర్థం కావడం లేదని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఏం చూద్దామని అలా మాట్లాడుతున్నారో తెలియడం లేదని ఎద్దేవా చేశారు. చట్టసభల్లో ముఖ్యమంత్రి మాట్లాడే భాష ఇదేనా అంటూ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి మరో కేసీఆర్‌లా తయారయ్యారని ఆగ్రహించారు. ఎన్నికల వేళ కేసీఆర్ కుటుంబంపై రేవంత్ చేసిన అవినీతి ఆరోపణలను ఎప్పటి వరకూ బయట పెడతారో తేదీ చెప్పాలని ఏలేటి డిమాండ్ చేశారు. కాళేశ్వరం అవినీతి, ధరణి, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా రేస్ అంశాలపై చర్యలేవి అంటూ ప్రశ్నలు సంధించారు. కేసీఆర్ అవినీతి చేసిన రూ.లక్షల కోట్లను ఎందుకు వెనక్కి తేలేకపోతున్నారంటూ ప్రశ్నించారు. కేసీఆర్ అవినీతి సొమ్మును తెస్తారని ప్రజలంతా ఎదురు చూస్తున్నారన్నారు. 'కల్వకుంట్ల కుటుంబ సభ్యులను అరెస్ట్ చేస్తా.. బొక్కలో వేస్తా'నని రేవంత్ చెప్పారని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు ఎందుకు పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహించారు. రేవంత్ రెడ్డి సర్కార్ హామీల ఎగవేత, సమాధానాల దాటవేత ధోరణి ప్రదర్శిస్తున్నదని మండిపడ్డారు.





# ఎస్సీ వర్గీకరణ బిల్లు వెంటనే పెట్టాలి

## ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ మాదిగ

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ చట్టం కోసం బిల్లును ప్రవేశ పెట్టాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంద రాజు మాదిగ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న నిరసన దీక్ష 4వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టం కోసం ఈ నెల 17న అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు పెడతామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్లు గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న నిరాహార దీక్షల్లో ఉద్యమ కార్యక్రమాల్లో మాదిగ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కాగా.. దీక్షకు బీఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు కూనబోయిన రఘు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సావనపెల్లి శంకర్ మాదిగ, మండల ఉపాధ్యక్షులు కాసుపాక సురేష్ మాదిగ, మండల సీనియర్ నాయకులు రాగటి దేవదాసు మాదిగ, కాసుపాక శంకర్ మాదిగ, కాసుపాక రాములు మాదిగ, కాసుపాక రాజు, మాదిగ చీపెల్లి ఆనంద్ మాదిగ, జోగు మల్లయ్య మాదిగ, కాసుపాక రమేష్ మాదిగ, కాసుపాక శ్రీకాంత్ మాదిగ, సంపత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# రంగనాయక సాగర్ కాల్వ పనులు సత్వరమే పూర్తి చేయాలి


## సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** కేవలం రూ.10 కోట్లు కేటాయిస్తే 9500 ఎకరాలు సాగులోకి వచ్చే రంగనాయక సాగర్ కాలువ పనులు తక్షణమే పూర్తి చేయాలని 14 రోజులగా ఎర్రటి ఎండలో దీక్షలు చేస్తున్న మహిళలు రైతులు గోస పట్టకుండా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఎంపీ బండి సంజయ్ ఎందుకు ఉన్నట్లని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ విమర్శించారు. ఆదివారం ఇల్లంతకుంట మండలం పెద్ద లింగాపూర్ రంగనాయక సాగర్ కాల్వ వద్ద రైతులు చేపట్టిన దీక్షకు ఆయన సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ కాంగ్రెస్ ఏడాదిన్నర పాలనలో ప్రజలకు అమలు చేస్తానన్న హామీలు అమలు జరిగేలా ఈ బడ్జెట్ లో కేటాయింపులు ఉండాలన్నారు. ఇప్పటికీ రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ పూర్తి కాలేదన్నారు. రైతు కూలీలకి రూ.12 వేలు ఇస్తామన్నా హామీని తుంగలో తొక్కారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు గ్యారంటీ హామీలను ఎక్కడా పూర్తిగా అమలు చేయలేదని దుయ్యబట్టారు. రంగనాయక సాగర్ కాలువ సమస్య పరిష్కారం అయ్యే వరకూ రైతులకు అండగా ఉంటామన్నారు. కాల్వ సమస్యకు రూ.10 కోట్లు ఖర్చు పెట్టలేని స్థితిలో ప్రభుత్వం ఉండడం సరికాదన్నారు. రైతులు తిరగబడితే ప్రభుత్వం గల్లంతు అవుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టి స్కైలాబ్ బాబు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గన్నేరం నర్సయ్య, యువజన సంఘాల సభ్యులు, రైతులు, మహిళలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# కదిలింది జోగినాథుడి రథం

## ఏప్రిల్ 2 నుంచి జోగినాథ స్వామి జాతర ఉత్సవాలు ప్రారంభం





కలంజ్యోతి, అందోలు : సంగారెడ్డి జిల్లా జోగిపేట గుట్టపై వెలసిన జోడి లింగాల జోగినాథ స్వామి రథోత్సవం తెలంగాణ రాష్ట్రంలోనే ఎంతో ప్రత్యేకతను సంతరించుకుంది. జోగినాథ స్వామి గుట్టపై నుండి భక్తుల శివనామ స్మరణల మధ్య ఆంజనేయ స్వామి స్వాగతం పలుకుతుండగా, పోచమ్మ దేవాలయం వద్ద అమ్మవారు దీవెనలు అందిస్తుండగా రథాన్ని తూర్పుగౌని వరకు చేర్చారు. ఏప్రిల్ 2 నుంచి ప్రారంభమయ్యే జాతర ఉత్సవాల్లో భాగంగా రథ ఊరేగింపు వరకు ఈ రథం అక్కడే ఉంచుతారు. ఉగాది పండుగను పురస్కరించుకొని ఇక్కడ జాతర ఉత్సవాలు ప్రారంభించడం ఆనవాయితీగా వస్తుంది. గ్రామంలో ఉన్న కుల వృత్తుల వారు, వ్యాపారస్తులు, గ్రామ ప్రముఖులు, ప్రజలు అంతా కలిసి జాతరను నిర్వహించడం విశేషంగా చెప్పొచ్చు. జోగిపేట పట్టణంలో జరిగే జోగినాథ స్వామి రథోత్సవ జాతర కార్యక్రమాలు పది రోజులపాటు ఎంతో అత్యంత వైభవంగా జరుగుతాయని, ఈ జాతర ఉత్సవాలను తిలకించేందుకు పల్లె పల్లె నుంచి జనం కదిలి వస్తారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లను చేయడం జరుగుతుందని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు ఉంది జాతర ఉత్సవాలను విజయవంతం చేయాలని జోగినాథ రథోత్సవ కమిటీ వారు కోరారు.

# ఒకే దేశం–ఒకే ఎన్నికపై బీజేపీ కార్యశాల



**కలం జ్యోతి, నిర్మల్ :** 'ఒకే దేశం ఒకే ఎన్నిక'పై బీజేపీ ఆధ్వర్యంలో నిర్మల్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కన్వీనర్ అచ్యుత్ రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా బీజేపీ అధ్యక్షులు రితేష్ రాథోడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ దేశంలో ఒకే ఎన్నిక నిర్వహణ ద్వారా ఎన్నికల నిర్వహణ వ్యయం తగ్గి నిరంతర అభివృద్ధికి వెసులుబాటు ఉంటుందని పేర్కొన్నారు. 'ప్రతి గ్రామానికి ఒకే దేశం ఒకే ఎన్నిక' అనే అంశాన్ని క్షేత్రస్థాయిలో తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. 2029లో కేంద్ర ప్రభుత్వం ఒకే దేశం ఒకే ఎన్నికను తీసుకొచ్చే యోచనలో ఉన్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, పడిపెల్లి గంగాధర్, చిన్నారెడ్డి, రవీందర్ రెడ్డి, సతీష్ రావు, శ్రీనివాస్, అశోక్, సాయినాథ్ తో పాటు మండల కన్వీనర్లు, మండల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్లె దవాఖానతో పేద ప్రజలకు ఎంతో లాభం

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**కలంజ్యోతి, జగిత్యాల :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె కార్యక్రమంతో గ్రామాల్లో ఉండే పేద మధ్యతరగతి ప్రజలకు ఎంతో లాభం జరుగుతుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 102 లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 28 లక్షల 25 వేల రూపాయల విలువగల చెక్కులను మోతే రోడ్డు పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద ప్రజలు అనారోగ్యానికి గురైతే కొన్ని కిలోమీటర్ల వెళ్లాల్సి వస్తుందని రాత్రి సమయంలో చాలా ఇబ్బంది ఎదురయ్యేవని పల్లె దవాఖాన గ్రామంలో ఏర్పాటు చేస్తే చుట్టుపక్కల గ్రామాలతో పాటు గ్రామంలో ఉండే ప్రజలకు వైద్య సేవలు అందించవచ్చని పేర్కొన్నారు. ప్రజలు టీకాలు వేసుకోవడం ద్వారా రోగాలు నివారించవచ్చని పేర్కొన్నారు. జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి 320 పడకల ఆసుపత్రి మంజూరు అయిందదని త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి తెలిపారు. జగిత్యాల నియోజకవర్గానికి రాష్ట్రంలోనే అత్యధిక పల్లె దవాఖానా లు మంజూరు అయ్యాయన్నారు. లింగం పెట్ పల్లె దవాఖానను త్వరలో ప్రారంభంతో పాటు జిల్లా మెడికల్ కాలేజి ఏర్పాటుతో నాణ్యమైన వైద్యం అందుబాటులోకి వస్తుందన్నారు. సిఎం సహాయ నిధి చెక్కుల నిరుపేదలకు ఒక వరం లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్, గిరి నాగభూషణం, గోలి శ్రీనివాస్, మాజీ ఏఎంసీ చైర్మన్ దామోదర్ రావు, నాయకులు నారాయణరెడ్డి, మనోహర్ రెడ్డి, నారపాక రమేష్, చెరుకు జాన్ , గోడిసెల గంగాధర్, సొల్లు సురేందర్, పాక్స్ చైర్మన్ నరసింహారెడ్డి, దుమల రాజకుమార్ ,చెట్పల్లి సుధాకర్, ఆయా మండలాల ,పట్టణ నాయకులు, మాజీ కౌన్సిలర్ లు, సర్పంచులు, ఎంపీటీసీ లు, తదితరులు పాల్గొన్నారు.

# అనుచిత వ్యాఖ్యలు సహించేది లేదు



**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి చౌరస్తాలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి పిలుపు మేరకు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలను రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని అవమానించిన జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశామన్నారు.. రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు దిష్టిబొమ్మ దహనం చేశామని, మళ్లీ ఇంకోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే సహించబోయేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో కమ్మెట నారాయణ, కొలను జీవన్ రెడ్డి, రాజిరెడ్డి, నవీన్, వీరబాబు, నారాయణరెడ్డి, బికెండ్ షా, మల్లికార్జున్, సురేందర్ యాదవ్, విష్ణు, శరత్, మహేందర్, వేణుగోపాల్ రెడ్డి, సంతోష్ రెడ్డి, ఆంజనేయవర్మ, హర్యానాయక్, మురళి, వెంకటేష్ పటేల్, కమ్మెట జీతయ్య, మౌలీశ్వరరావు, లక్ష్మణ్, ఆది రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్ కుమార్ పై ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏకవచనంతో మాట్లాడిన జగదీష్ రెడ్డి వైఖరికి నిరసనగా ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీఆధ్వర్యంలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొంపల్లి రాఘవరెడ్డి, మానకొండూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుల వెంకటి, మానకొండూర్ మాజీ యువజన అధ్యక్షులు అనంతగిరి వినయ్ కుమార్, టౌన్ అధ్యక్షులు మామిడి నరేష్, మండల మైనార్టీ అధ్యక్షులు ఎండి జమాల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం మన్మంత రెడ్డి, ఒగ్గు రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వీరేశం, రజినీకాంత్, రాజేశం, నాయకులు నవీన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కునబోయిన బాలరాజు, మామిడి రాజు, కాసుపాక రమేష్, విజయ్, బాల్ రెడ్డి, ఒగ్గు మధు, నరసయ్య, మహిళా నాయకురాలు జ్యోతి, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బెజ్జంకి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# జగదీశ్వర్ రెడ్డి తక్షణమే క్షమాపణ చెప్పాలి

**కలంజ్యోతి, నర్సాపూర్ :** నర్సాపూర్ మున్సిపల్ చౌరస్తాలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని అవమానించిన జగదీశ్వర్ రెడ్డి తక్షణమే క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అసెంబ్లీలో అశ్వభ్యకరంగా మాట్లాడకుండా సక్రమంగా మాట్లాడడం నేర్చుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## సేవ చేసే వారికి ఎల్లవేళలా అండగా ఉంటా

### ఆవోప ప్రమాణస్వీకారంలో ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి

**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :** పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడంలో, సామాజిక సేవా కార్యక్రమాలలో భాగస్వాములు అవుతున్న ఆవోపా సేవా కార్యక్రమాలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి తెలిపారు. ఆదివారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్లో జిల్లా ఆవోప కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు మలిపెద్ది శంకర్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులు సేవా కార్యక్రమాలలో అగ్రభాగాన ఉన్నారన్నారు. జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ఆవోపా జిల్లా కార్యాలయ భవనానికి స్థలంని కేటాయించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. రాష్ట్రస్థాయిలో అనేకమంది పేద విద్యార్థులకు ఆవోప ఆర్థిక సాయం అందించడం హర్షనీయమన్నారు. తల్లి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన సౌభాగ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కూడా సేవలను విస్తృతం చేయడం జరుగుతుందని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వం సహాయం చేస్తుందని స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావాలని ఆయన కోరారు.



## ప్రజలు లేఔట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలి

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**కలంజ్యోతి, జగిత్యాల :** ప్రజలు లేఔట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని మున్సిపాలిటీ పరిధిలోని శివారు ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల అర్బన్ మోతే గ్రామ గోవింద్ పల్లిలో ఈజీఎస్ నిధులతో రూ.35 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. అంతకుముందు శ్రీ శివాంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ .. జగిత్యాల పట్టణ అభివృద్ధి కి ప్రజల అందరి సహకారం అందించాలన్నారు. పట్టణంలో 14జోన్ల 121 సర్వే నంబర్ మార్పుతో చట్టబద్ధ అనుమతులు వస్తున్నాయని, గోవింద్ పల్లి వాగు పై రూ.4.5 కోట్లతో వంతెన నిర్మాణం కోసం నిధులు మంజూరుకు ప్రపోజల్ పంపడం జరిగిందన్నారు. రూ.2 కోట్లతో మోతే చెరువు పునరుద్ధరణ నిధులు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువల జ్యోతి లక్ష్మణ్, గిరి నాగభూషణం, గోలి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లు స్వప్న రాజేశ్వర్ రెడ్డి, జుంభర్తీ శంకర్, మాజీ కౌన్సిలర్ కొలగాణి ప్రేమలత సత్యం, ఎంపీడీవో వాసవి, గట్టు సతీష్, కస్తూరి శ్రీనివాస్, గుడాల రాజేష్, దయాళ్ శంకర్, మల్లారెడ్డి, ఎల్ జీ రమేష్, బెజ్జంకీ లక్ష్మణ్, వీరబత్తిని శ్రీనివాస్, ప్రభాత్, శరత్ రావు, భిక్షపతి, ప్రవీణ్ రావు, వార్డు, ఏఈ అజయ్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దాపూర్ మల్లన్న బోనాల జాతర

### భక్తులు కోరిన కోరికలు తీర్చే పెద్దాపూర్ మల్లన్న స్వామి



**కలంజ్యోతి, జగిత్యాల :** మెటుపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో సుమారు 1971 సంవత్సరంలో కొలువైన మల్లన్న స్వామి జాతర ఆసియా ఖండంలోనే అతిపెద్ద జాతరగా భక్తులు అభివర్ణించారు. పెద్దాపూర్ గ్రామంలో మల్లన్న స్వామి జాతర ఆదివారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణలోని జిల్లాలతో పాటు మహారాష్ట్ర, ఛతీస్‌ఘడ్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఉదయం నుంచి భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. డప్పు చప్పుల్లుతో శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాల మధ్య శోభాయాత్రగా ఆలయానికి చేరుకొని సుమారు భక్తుల కోరిన కోరికలు తీర్చి కొంగు బంగారంగా విరాజిల్లుతున్న మల్లన్న స్వామి జాతరకు సుమారు రెండు నుండి మూడు లక్షల వరకు భక్తులు వివిధ రాష్ట్రాల నుండే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు భారీగా రానున్న నేపథ్యంలో గట్టి ఏర్పాట్లు చేశామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. పోలీసు శాఖ, రెవెన్యూ శాఖ, మున్సిపల్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది తో పరిశుభ్రత, మంచినీరు, విద్యుత్ సౌకర్యంతో పాటు భక్తులు బోనం సమర్పించుకునేందుకు వంటశాలలు ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని అధికారులన్నారు. 80 వేల నుండి సుమారు లక్ష వరకు మాతలు బోనాలను భక్తులు సమర్పించుకోనున్న నేపథ్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నామని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నామని అధికారులు తెలిపారు.






- కాంగ్రెస్ ప్రాజెక్టులపై దమ్ముంటే కేసీఆర్ చర్చకు రావాలి
- బీఆర్ఎస్ నిర్మించింది కాళేశ్వరం కాదు.. కూలేశ్వరం
- సభకు రానోనికి విపక్ష హోదా.. రూ.55 లక్షల జీతమెందుకు?
- క్యాప్సికంతో కోట్లు సంపాదించే విద్య ప్రజలకూ చెప్పాలి
- ఇక అప్పులు చేయం.. ఆదాయాన్ని పెంచి, రాష్ట్ర ప్రజలందరికీ పంచుతాం
- హైదరాబాద్ కు ధీటుగా వరంగల్ ను అభివృద్ధి చేస్తాం
- స్టేషన్ ఘన్‌పూర్ బహిరంగ సభలో ముఖ్యమంత్రి



**కలంజ్యోతి, స్టేషన్ ఘన్‌పూర్ :** తాగుబోతోడు జాతిపిత అయితడా? తెలంగాణను జలగల్లాగా పీడించుకొని, ప్రజల రక్తం తాగినోడెవ్వడూ తెలంగాణకు జాతిపిత కారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌లో రూ.800 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధ్యక్షతన జరిగిన ప్రజాపాలన సభలో ఆయన మాట్లాడారు. ‘ఇక్కడున్న ప్రజలను అడుగుతున్నా.. ఎవడయ్యా జాతిపిత? తాగుబోతోడు జాతిపిత అయితడా?’ అని మాజీ సీఎం కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ‘మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణకు జాతిపిత అట. మిత్రులారా.. మన జాతిపిత గురించి మీకు తెలుసు కదా? జాతిపితకు మందు వాసన పడతదా? గుజరాత్‌లోనే మందు బంద్ పెట్టించిండు. జాతిపిత గాంధీజీ ఆశ్రమాల్లో ఉన్నారు. మరి ఈ జాతిపిత వాసన లేకుండా నిద్ర లేస్తడా? ఆయన చిన్నచిన్న దళితవాడల్లో గడిపితే.. ఈయన వందల ఎకరాల ఫాంహౌస్ ఉంటున్నడు. ఈయన జాతిపిత ఎట్లయితడని నేను అడుగుతున్నా. జాతిపిత అంటే ఎవరు? ఏ పదవి లేకున్నా.. ఈ దేశం కోసం, స్వాతంత్ర్యం కోసం, తెలంగాణ రాష్ట్రం కోసం సర్వం ధారపోసిన కొండా లక్ష్మణ్ బాపూజీనో.. ప్రొఫెసర్ జయశంకరో అవుతరు. అంతేకానీ, నోరు తెరిస్తే అబద్ధాలు చెప్పేటోడు.. తెలంగాణను దోచుకున్నోడు.. వందల ఎకరాల్లో ఫాంహౌస్ లు కట్టుకున్నోడు.. లక్ష కోట్ల రూపాయలు సంపాదించుకున్నోడు.. టీవీలు, పేపర్లు పెట్టుకుని అబద్ధాలను విషప్రచారం చేసేటోడు తెలంగాణకు జాతిపిత ఎట్లయితడని తాటిచెట్టు లాగా పెరిగినాయన ను అడుగుతున్నా’ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఘాటు వాఖ్యలు చేశారు.

**రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి..**
**ఆర్థికంగా దెబ్బతీసిన కేసీఆర్ నిర్వాకం**

గడిచిన పదేండ్లలో సీఎంగా ఉండి అన్ని వర్గాలను అన్ని విధాలుగా దోచుకుని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి.. ఆర్థికంగా దెబ్బతీసిన కేసీఆర్ నిర్వాకం రాష్ట్ర ప్రజల ముందు ఉంచే సమయం ఆసన్నమైందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యేలోపు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పాపల చిట్టా విప్పుతానని కీలక వ్యాఖ్యలు చేశారు. ఇటీవల అసెంబ్లీలో ఆయన చేసిన కొన్ని పాపల గురించి చెప్పానన్నారు. ఇప్పటి వరకు చెప్పింది కేవలం ఇంటర్వెల్ మాత్రమేన్న సీఎం.. ఈ నెలాఖరులోగా రాష్ట్ర ప్రజల ముందు ఆయన నిజస్వరూపం బయటపెడతానని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాల్లో జరిగిన అవినీతి, పలు ప్రాజెక్టులపై చూపిన నిర్లక్ష్యంపై చర్చించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు సీఎం వెల్లడించారు. రాష్ట్రంలోని శ్రీరాంసాగర్, నాగార్జున సాగర్, కోయిల్ సాగర్, మంజీరా గడ్డపై సాగునీటి ప్రాజెక్టుల పై చర్చిద్దామని చెప్పారు. అయితే ఈ ప్రాజెక్టుల గురించి కేటీఆర్, హరీశ్ రావులకు ఏమీ తెలియదన్నారు. ప్రభుత్వంపై వారిని పురమాయించకుండా నేరుగా నువ్వే చర్చకు రా అని కేసీఆర్ కు.. సీఎం సవాల్ చేశారు. అధికారం ఉంటే తప్ప కేసీఆర్ ప్రజల్లోకి రాలేరని చురకలంటించారు. ఆయన బయటకు రాకుండా కొడుకు అల్లుడిని ఊరు మీదకు వదులుతున్నారని ఆరోపించారు. బయటకు రానప్పుడు ఆయనకు ప్రతిపక్ష హోదా ఎందుకు, జీతభత్యాలు ఎందుకు? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ దెబ్బ ఎలా ఉంటుందో 2023 లో ప్రజలు చూపించారన్నారు. ఇంకేమైనా చూడాలని ఉందా..? అని కేసీఆర్ ను ప్రశ్నించారు. క్యాప్సికం పండిస్తే కోట్లు వస్తాయన్న కేసిఆర్.. ఆ టెక్నిక్ ఏమిటో ప్రజలకు చెప్పాలన్నారు. మీ రూ.లక్ష కోట్ల సంపాదన నైపుణ్యం ఏంటో ప్రజలకు చెప్పాలన్నారు. వెయ్యి మంది యువకులను మీ ఫామ్ హౌస్ కు పంపిస్తాననీ ఆ టెక్నిక్ ఏంటో వారికి నేర్పించాలని డిమాండ్ చేశారు. కడియం శ్రీహరిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన విషయాన్ని ప్రస్తావించిన ఆయన, స్టేషన్ ఘనపూర్ అభివృద్ధే ఆయన లక్ష్యమని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాప్రజలు, విద్యార్థులు కీలక పాత్ర పోషించారని సీఎం పేర్కొన్నారు. వరంగల్ అభివృద్ధికి రూ. 6,500 కోట్ల నిధులను కేటాయించినట్లు ఆ వేదికగా ప్రకటించారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఔటర్ రింగ్ రోడ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వంటి మెగా ప్రా జెక్టుల ద్వారా వరంగల్‌ను హైదరాబాద్‌తో సమానంగా అభివృద్ధి చేస్తామన్నారు.

**స్టేషన్‌ఘన్‌పూర్ కు ప్రత్యేక నిధులు ఇవ్వండి : ఎమ్మెల్యే కడియం**

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం లో నెలకొన్న సమస్యలను తీర్చేందుకు ప్రత్యేక నిధులు ఇవ్వాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. గత ప్రభుత్వ అసమర్థత వల్ల.. నాలుగు నియోజకవర్గాలకు ఉపయోగకరంగా మారే ప్రాజెక్ట్ నిలిచిపోయిందనీ ఆ పనులు వెంటనే ప్రారంభించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి పై తనకు అపూర్వ నమ్మకం ఉందని.. తన నియోజకవర్గానికి కావాల్సినన్ని నిధులు సీఎం ఇస్తారని అన్నారు. అలాగే భారీగా ఎండ కొడుతున్నప్పటికి.. పెద్ద మొత్తంలో సభకు వచ్చిన ప్రజలకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మంత్రులు కొండా సురేఖ , ధనసరి సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి , ఎంపీ కడియం కావ్య, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి జిల్లా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





కలంజ్యోతి
సోమవారం 17.03.2025 General News

# రేవంత్‌ను దించే దాకా వదలం

## మాజీ మంత్రి హరీశ్ రావు



**కలంజ్యోతి, హైదరాబాద్ :** ఈ రాష్ట్రానికి శనిలాంటి సీఎం రేవంత్ రెడ్డిని దించేదాకా.. కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేసేదాకా నేను, కేటీఆర్ పోటీ పడి పని చేస్తామని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కేటీఆర్ తో ఎలాంటి కుమ్ములాటలు లేవు అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ప్రతిపక్ష పదవి కోసం నేను, కేటీఆర్ కొట్లాడుతున్నామని వస్తున్న వార్తలన్నీ ఆరోపణలేనని కొట్టిపరేశారు. 'మేము ఉద్యమకారులం.. కేసీఆర్ ఆదేశాలతో మంత్రి పదవికి రాజీనామా చేశాను. రెండుసార్లు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశాను. కేసీఆర్ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించే క్రమశిక్షణ గల కార్యకర్తలం మేమిద్దరం. నీకు అలవాటు.. కాంగ్రెస్ పార్టీలో చేరి ఒక్కొక్కరిని తొక్కుకుంటూ, సీనియర్ల మీద సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టి.. కోట్ల రూపాలతో పదవి కొనుక్కున్నవ్. ఈ విషయం కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పిందే' అని హరీశ్‌రావు అన్నారు. అడ్డదారిన, దొడ్డిదారిన పదవులను కొనుక్కోవడం రేవంత్ రెడ్డికి అలవాటు అన్నారు. మాకు అలవాటు లేదు. మేమిద్దరం పోటీ పడుతాం.. శనిలా ఈ రాష్ట్రానికి పట్టిన రేవంత్ పీడను తొలగిస్తాం.. పనిలో పోటీ పడతామని, పదవుల కోసం పోటీ పడబోము' అని హరీష్‌రావు అన్నారు. మా ఆడబిడ్డలకు మీ ముక్కు పిండి మహాలక్ష్మి పథకం కింద రూ.2500 ఇప్పించేందుకు నీ వెంట పడుతాన్నారు. రైతు రుణమాఫీ పూర్తయ్యేదాక నీ వెంట పడుతామని స్పష్టం చేశారు.



# స్నేహితురాలికి ఆర్థికసాయం

**కలంజ్యోతి, దుగ్గొండి :** మండలంలోని తిమ్మంపేట గ్రామనికి చెందిన వికలాంగురాలు సొడారపు లక్ష్మి తల్లి ఐలమ్మ మృతి చెందగా తోటి స్నేహితులు ఆదివారం రూ.38000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మదర్స్ ల్యాండ్ హై స్కూల్ చైర్మన్ పాశికంటి రమేష్ , సీనియర్ జర్నలిస్టు జినుకల రజని కుమార్, కామ వేణు, జినుకల సంతోష్‌కుమార్, తోటకూరి లావణ్య, కొండ్లె అశోక్, కొలిపాక భాస్కర్ లు మాట్లాడుతూ తిమ్మంపేట హైస్కూల్లో 199798లో 10వ తరగతి పూర్తి చేసుకుని 26 సంవత్సరాలు పూర్తి చేసుకున్నామన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మా బ్యాచ్ లో వెనుకబడిన వారికి ఆర్థిక సహాయ, సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే ఐలమ్మకు నలుగురు ఆడపిల్లలు జన్మించగా ముగ్గురికి వివాహం జరిగినదని, అందులో మా స్నేహితురాలు లక్ష్మి వికలాంగురాలు కావడంతో తల్లి వెంట ఉంటున్నదని తెలిపారు. తల్లి బాగోగులు చూసుకుంటూ కూలిపనీ చేస్తూ జీవనం సాగిస్తున్నదని పేర్కొన్నారు. లక్ష్మి తల్లి ఈనెల 9న గుండెపోటుతో మృతిచెందడంతో లక్ష్మి ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని స్నేహితులందరూ ఆర్థిక సాయం చేయడానికి ముందుకు వచ్చామని తెలిపారు. ఆర్థికసాయంగా రూ.38000 లక్ష్మికి అందజేశామన్నారు. మా బ్యాచ్ లో ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్న వారికి ఆర్థికంగా సహాయం చేయడానికి ముందుంటామని తెలిపారు. కార్యక్రమంలో జటబోయిన రాజు, అక్క పెల్లి సతీశ్, భూమ సంపత్, నకిరబోయిన ప్రభాకర్, నరహరి చెన్నారెడ్డి, వంగరాజు, నరహరి చౌదరి, మేక రాజేందర్, బోదె కరుణాకర్, చెల్ల యువరాజ్, సునీత, సునీతారెడ్డి, రాగం అనిత, మడత రమ, నల్లగొండ అపర్ణ దామోదర్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# బ్లాక్ డ్రెస్‌లో కేక పుట్టిస్తున్న కీర్తి



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ గురించి స్పెషల్‌గా చెప్పనక్కర్లేదు. 'నేను లోకల్' సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ తన ఫస్ట్ మూవీతోనే మంచి గుర్తింపు సంపాదించుకున్నది. అలాగే తన అందం, అభినయంతో ప్రేక్షకుల మనసులు గెలుచుకుంది. ఇక 'దసరా', 'మహానటి' సినిమాలతో అవార్డులు కూడా తెచ్చుకుని స్టార్ హీరోయిన్‌గా ఫేమ్ తెచ్చుకుంది. అలాగే రీసెంట్‌గా 'బేబీ జాన్' సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది. బట్ ఈ చిత్రం అంతగా ఆకట్టుకోలేక పోయింది. ఇక ఆమె వ్యక్తిగత విషయానికి వస్తే.. రీసెంట్‌గా తన చిన్ననాటి స్నేహితుడైన ఆంటోని తటిల్ తో వివాహ బంధంలోకి అడుగుపెట్టింది. ప్రస్తుతం మ్యారీడ్ లైఫ్‌ను తెగ ఎంజాయ్ చేస్తుంది. ఇదిలా ఉంటే.. నిత్యం సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉండే ఈ అమ్మడు.. తాజాగా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఓ పోస్ట్ పెట్టింది. అందులో బ్లాక్ అండ్ గోల్డ్ కలర్ కాంబినేషన్‌లో డ్రెస్‌లో హాట్‌గా రెడీ అయింది. ఇంకా బోల్డ్ షో చేస్తూ ఫొటోస్‌కి స్టిల్స్ ఇచ్చింది. దీంతో ఈ పిక్స్ కాస్తా నెట్టింట వైరల్‌గా మారాయి. ఇక వాటిని చూసిన నెటిజన్లు నీ హస్బెండ్ ఎక్కడ ఒక్కదానివే ఫొటోలు దిగుతున్నావు అంటూ కామెంట్స్ చేస్తున్నారు. మరి ఈ భామ పోస్ట్ పై మీరు ఓ లుక్ వేసేయండి.

